
# దేవుళ్ళు కాపాడగలరా?

మల్లాది సూరిబాబు



పునరపి జననం!
పునరపి మరణం!

ఈ మాటే రోజుకు లెక్కలేనన్నిసార్లు అంటూ వుంటాడు పు[illegible]ల సాహెబ్ అబ్బు ఖాంసాన్! వయస్సు తొమ్మిది పదులు దాటినా యింకా పసివాడి గానే కనిపిస్తాడు. ముస్లిమ్‌ల యింట జన్మమెత్తినా, ఏందుకనో అతగాడు చిన్నప్పటినుంచి అంబికా భక్తుడైయ్యాడు. ఈ ధోరణి చూసి తల్లి తండ్రులు, గాలి ధూళి సోకిందేమోనని భయపడి ఫకీరులకూ సాధువులకూ చూపించారు. వాళ్లు ఇతనిని చూసి రోగం లేనివాడికి వైద్యం చెయ్యలేమని అన్నారు.

అంతటితో ఆ ఆగడం తీరలేదు తనకు ఉపనయనం చెయ్యమని తల్లి తండ్రులని

పోరడం మొదలు పెట్టారు.

అటు కఫీరు కాదన్నారు. ఇటు మౌల్వీలు కాజీలు వీల్లేదన్నారు. ఈ సందిగ్ధంలో యింట్లోంచి మాయమైయ్యాడు యీ వేదార్థి. ఏమి అఘాయిత్యం చేశాడేమోనని కొండల కోనల నూతులు బావులు అన్నీ వెదకి వేసారిపోయారు ఇంటి దగ్గరవాళ్లు.

కాలం ఆనాటి కానాడు గడవగా గుండె రాయిచేసుకుని అతన్ని మరిచి పోవటం మొదలు పెట్టారు.

కాలం విశ్వరికోసం ఆగలేదు. మతిభ్రష్టుడు జాతిభ్రష్టుడైన పుత్రుడికోసం బెంగపెట్టుకుని కృంగి కృశించి కాలగర్భంలో కలిసిపోయారు తల్లి దండ్రులు.

కాలం మారింది. దేశం మారింది. తరాలు మారిపోయాయి. చాలా రోజుల తరువాత వచ్చింది మెరుపులాంటి వార్త. ఆ రోజు సాయంకాలం స్వాములవారు వస్తున్నారు తమ గ్రామానికి ! !

తమ మహిమతో, వాగ్మాధురితో దేశదేశాన్నంతా ఉర్రూతలూగించిన సమ్మోహన చక్రవర్తి. ఆ కుగ్రామానికి విచ్చేస్తున్నరంటే, అక్కడి ప్రజల విశ్వరూ నమ్మలేదు ఆయనకు అతిథ్యం యిచ్చి ఒక్కరోజు పాదపూజ చేయగల అర్హతగాని ఆర్థిక స్థోమతగాని యీ గ్రామంలో విన్వరికీ లేదు. శ్రీచరణులు విచ్చేస్తే వారి విడిదికి కావలసిన వసతికూడా ఆ వూళ్లో నే కాదు చుట్టుప్రక్కల నాలుగైదు గ్రామాలలోకూడా లేదు.

ఈ సమస్యలకు పరిష్కారం, సమాధానం లభించేలోపలే స్వాములవారు రావడం జరిగింది చెరువు గట్టున బసచెయ్యడం జరిగింది. శ్రీవారిని చూడటమేమిటి ! ప్రజలలో నిక్కడలేని ఉత్సాహం పెల్లుబికి వచ్చింది. చూస్తూండగానే పాకలు పందిళ్లు లేచాయి. ప్రదోషకాలం అయ్యేసరికి అమ్మవారి పూజ పూర్తికావటమే కాదు. భక్తులకు తీర్థ ప్రసాదాలుకూడా ఇవ్వడం జరిగింది! కోలాహలం తగ్గింది, సద్దుమణిగింది.

అంతలోనే అకస్మాత్తుగా; సంచలనం, కలవరం. శ్రీచరణులు ఇటే విచ్చేస్తున్నారు. మళ్ళీ నిశ్శబ్దం ! ! విటుచూపినా ఆత్రవమేత్రత !

ఆయన ఒక్కొక్క అడుగే యిటుగా వస్తున్నారు. అందరినీ దాటి విపరికోసమో చూశారు. ముఖంలో మందహాసం వెయ్యి వెలుగుల వెలిగింది, ఒక మనిషివంకచూసి దగ్గరకు రమ్మని సైగచేశారు.

ఆ వ్యక్తి దగ్గరకువచ్చి సాష్టాంగ ప్రణామం చేశాడు.

ప్రజలంతా ఒక్కసారి అతని వంక అవాక్కుగా చూశారు. ఏనాడో యిల్లు వదిలి వెళ్లిపోయిన అబ్బా భాయీస్ పోలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కాని ఇతను పిలక పెట్టుకున్నాడు. మెడలో యజ్ఞోపవీతం వుంది. ముందుకు సాగిపోతున్న స్వామివారి వెంట అతనూ వడుచుకుంటూ వెళ్ళాడు. శ్రీచరణులు స్వయంగా అతనికి తీర్థ ప్రసాదం యిచ్చారు.

అతనివంకచూసి 'మోక్షసిద్ధికి స్వధర్మమే శ్రేష్ఠము' అని అన్నారు. శ్రోత ముఖం నవ్వులతో నిండిపోయింది. మెరుపులు మెరిసినాయి. వెన్నెల వచ్చింది.

'అంతేనా?' అని విదురు ప్రశ్న వేశాడు.

'ఉత్కృష్టమైన గమ్యం చేరాలంటే శ్రేష్టమైన మార్గమే అవలంబించాలిగా !'

'కాదని అంటే?'

'సగుణంనుంచి నిర్గుణం క్రమబద్ధం. నిర్గుణంనుంచి సగుణం లోక విరుద్ధం. కొన్ని జన్మల సాధన, తపస్సు వ్యర్థం.'

'విందుకని?'

పైమెట్టు మీదనుంచి క్రిందకు దిగి వస్తే, పైకి వెళ్ళాలంటే మళ్ళీ ఈ మెట్లన్నీ ఎక్కాలిగా! అప్పుడు ఈ జన్మ చాలకపోవచ్చు. మరుజన్మలో ఉత్కృష్టమైన ఈ మానవజన్మ రాకపోవచ్చును. గమ్యం చేరడానికి ఆలస్యం అంతకంతకు అధికం కావటంలేదా?

'మనం పైమెట్టుమీద ఉన్నామను అని కోవటం పొరబాటేమో ?'

'తన ఉనికిని గ్రహించలేనివాడు. తన స్థితిని గుర్తించలేడు. గమ్యాన్ని లక్షించలేడు. లక్ష్యాన్ని సాధించలేడు.'

అంటే ఈ తపస్సంతా వ్యర్థమా ?

తపస్సు చేస్తున్నానని చేసే తపస్సు విప్పుడూ వ్యర్థమే!

కారణం.

తపోలక్ష్యం మోక్షసాధనకే అంతేకాని?

అంతేకాని?

తపస్సు ఒక లక్ష్యం మాత్రమే. గమ్యం కాదు.

అంతేనా?

అంతే ! !

తక్షణ కర్తవ్యం ?

బాధ్యతలను గుర్తించడం.

విటువంటి బాధ్యతల ?

నైతిక వ్యక్తిగత సాంఘిక బాధ్యతలు!

అవి మోక్షానికి దారిచూపించుతాయా?

శ్రీచరణుల ముఖంలో మందహాసం కనిపించింది.

లాభ నష్టాలకు ఇది పువ్వుల బేరం కాదుగా?

సాహెబ్ కూడా వచ్చాడు.

ఏ కార్యం చెయ్యడం వల్ల మోక్షం లభిస్తుందో గ్రహించగలిగితే ఇన్ని రకాల సాధనలు, ఇన్ని రకాల పూజా పునస్కారాలకు అవసరం వుండేదే కాదేమో! ప్రపంచంలో విందరు వ్యక్తులున్నా ఒకరివి ఒకరు పోలనట్టుగానే మోక్షమార్గం కూడా ఎవరికి వారికి ప్రత్యేక మార్గం కావలసిందే. ఈ మార్గం అవలంబించూ మోక్షం లభిస్తుందని ఘంటాపథంగా చెప్పగలవాడు ఆ సర్వేశ్వరు డొక్కడే.

ఆయనను ఆరాధించడమే ముక్తి మార్గము !

'బహుశః కావచ్చును.'

అబ్బా భాయీస్ ఈసారి దగ్గరగాకే వచ్చాడు. శ్రీచరణులుకూడా వచ్చారు.

నా ప్రశ్నకు సమాధానం అది కాదు

సమాధానం ఏనాడో మీ కబీరే చెప్పాడుగా.

ఏమని?

బెల్లం తిన్న మూగవాడిని రుచి విట్లా వుందని అడిగితే

అడిగితే ఏమన్నాడు?

మూగవాడేమంటాడో అదే అన్నాడు.

అప్పుడేమైయింది.

వాడి భాష విపరికి అర్థం అవుతుంది, రుచికి సంజ్ఞ ఏముంది?

అర్థమైంది స్వయం అనుభవమే ముక్తి మార్గాన్ని చూపిస్తుంది.

కావచ్చును.

శ్రీచరణులు అనంతలోకి చూస్తున్నారు అబ్బాభాయిస్ ఒక్కక్షణం సంశయించి

మేరీ గా:

'ఐతే, ఇస్లామే శరణ్యమా?' అని అడిగాడు.

మతము వర్ణాశ్రమధర్మం సామాన్య గృహస్థులకు — ముముక్షువులకు కాదు.

మరి...

నమ్మిన మార్గాన్నే నడు. తెలిసిన దైవాన్నేకొలు. మోక్షంకోసం వెతుక్కుంటూ వెళ్ళావా అది మరీచిక అవుతుంది. విస్మరించావా స్వయంవరమై వస్తుంది.

మరి నా కర్తవ్యం ?

నిరంతర మానవసేవ; అనుక్షణం దైవ స్మరణ.

అబ్బాఖాంఖాన్ ఏం మాట్లాడలేదు. వంగి ఆయన పాదాలకు నమస్కరించ పోయాడు.

శ్రీ చరణులు ఉలిక్కిపడి 'అపచారం' అని అన్నారు.

'ఎందుకని?' అని ఎదురుప్రశ్న వచ్చింది.

'దైవ సన్నిధిలో యింకొక మానవుడికి నమస్కారం చెయ్యడం మహా అపచారం!'

విస్మయంతో ఒక అడుగు వెనక్కువేసి 'ఇది లయం కాదుగా?' అని సాహెబ్ అన్నాడు.

ఈసారి నవ్వడం శ్రీవారి వంతు— దైవం లేనిచోటు వుందా.

చిలిపి పిల్లలలాగా యిద్దరూ వకసారి అల్లరిగా నవ్వుకున్నారు,

ఆనందానికి అవధి—దరహాసానికి క్షణం విశ్రాంతి. అంతలోనే ముద్ర గంభీరం. ఆలోచన తీవ్రం. అందుకు కారణం!

'ఎదురుగా నిలచిన అవతారం
విషణ్ణ విషాద వదనం.'

అలవాటుగా మనస్సు అభయ ముద్ర వహించింది. కాని ఏదో అపశకునం లీలగా హృదయానికి హెచ్చరిక చేసింది. అందరి లాగా ఆ మనిషి తనకు నమస్కరించలేదు. వరమిమ్మని అర్థించలేదు.

వరము భక్తుడే తనకు అపచారం చేసిన వరము కాలిలాగా వుంది.

అన్నిటికన్నా భయంకరం ఆమె మౌనం. శ్రీచరణులు క్షణం మౌనం వహించారు. అంతలోనే చిరునవ్వుతో 'అమ్మా ఏం కావాలి?' అని అడిగారు.

ఆ కాశీమాత వదనంలో బాష్పంకన్నా కన్నీరు కనిపించింది,

## భ్రష్టస్యకావాగతిః

'ఉత్తమగతి!' ఆ వాక్కు అర్థించి నట్టుగా లేదు. ఆజ్ఞలాగా వుంది.

నీ బోటి ఉత్తమ సతికి అది సులభమే

'తమ దేవేన కోరింది యీ దీనురాలి కోసం కాదు' అంది ఆ కంఠం కన్నీరు మున్నీరు అవుతూ.

'ఎవరి కోసం?'

ఐన వారిచే వంచింపబడి క్రుంగి కృశించిన నా కన్నతల్లి కోసం.

'ఆ చిన్నారి ఎక్కడ వుంది?'

'ఇక్కడ మాత్రం లేదు. అక్కడికి చేర లేదు.'

శ్రీ చరణాల దృష్టి అందరిని దాటి అనంతాన్ని దాటి చూస్తోంది. ఈ భయంకర నిశ్శబ్దాన్ని ఛిన్నా భిన్నం చేస్తూ ఒక మాట వెలువడింది.

వైతరణి!

అదేమాట మారు మ్రోగింది. వైతరణి!!

బ్రహ్మాండమైన నది. అందులో కొట్టుకు పోతున్న వేలాది జీవులు. ఒడ్డున నిలబడి ప్రశాంతంగా చూస్తున్న మంచు కన్నా తెల్లనైన కామధేనువు. చీకటి కన్నా నల్లని వేలాది కాకులు. పీడ కలలకన్నా భయంకరమైన పూర్వ స్మృతులు. కాటు వేయడానికి సిద్ధంగా వున్న తీరని కోరికల విష నాగులు. అంతస్థులు అంతస్థులుగా నిలబడి అలమటించి పోతున్న ఆత్మ. రుద్ర బ్రహ్మ స్వరూపాలు — ఆ నది ఒడ్డున. మల్లెకన్నా తెల్లనైన వలువలు. పరువమే యింకా ఎన్నో వసంతాలు మిగిలిన కన్నె వయస్సు. దేవతా సాదృశ్యమైన అపురూప స్వరూపం—కాని ఒకటే భేదం.

మాయమైన చిరునవ్వు.

మాయం కాని బ్రతుకు.

ఆ లోకం నుంచి యీ లోకానికి తిరిగి వచ్చిన తరువాత ఆయన వేసిన మొదటి ప్రశ్న—ఎల్లా జరిగింది యీ అన్యాయం?

సమాధానం వచ్చేలోపలే ఒక్కసారి గుండె ఝల్లు మన్నది.

కంచి వెళుతున్న కథ తిరిగి వచ్చింది.

గతం వర్తమానమైంది. మనస్సు క్షణం పరాధీనం అయింది. అనాలోచితం! తనవల్ల ఏదో పొరబాటు జరిగింది!

ఆలోచన అక్కడే ఆగింది. అంతులేని దుఃఖం కలిగింది.

'సర్వసంగ పరిత్యాగి! సమస్త బాధలకు అతీతులు — అన్న ఆ వరం యీ నాటితో చెల్లిపోయింది.— నేనూ అనే ఆలోచన నాది అనే అహంభావం వచ్చింది. ఇంత కష్ట పతనం ఏం కావాలి?

స్వయం తీర్ణాః పరాం స్తారయంతి!— జీవన సాగరంలో తానే మునకలు వేస్తూ వుంటే యితరులనేం దాటించగలడు?—

వరమివ్వడానికి గాని శాపం యివ్వడానికి తనకు హక్కు లేదుగా!

మరి ఎందుకిల్లా జరిగింది?

సర్వజ్ఞుడననే అహంభావం వల్లనా?

ఎవరివల్ల యీ సమస్య పరిష్కారం అవుతుంది!

తనకెందుకు యీ అహంభావం!

అందుకేనా యీ శృంగ భంగం?

ఐనా అల్లా ఎందుకనుకోవాలి? జరిగినది—పూర్వజన్మ కృతమని ప్రారబ్ధ వశమని ఎందుకు అనుకోకూడదు?

మనశ్శాంతికి ఏదో చెప్పుకుని సమాధాన పరుచుకోవాలిగా!

అంతేనా?

అంతే గబోలు!!

మళ్ళీ అదే జ్ఞానం. మళ్ళీ అదే అవివేకం!

ఎందరు భక్తులు తన దర్శనానికి రాలేదు! ఎందరు అమ్మవారి తీర్థ ప్రసాదాలు పొందలేదు. ఎందరు తన ఉపదేశాన్ని ఆలకించి భక్తిమార్గం మీద వడివడిగా ముందుకు సాగిపోలేదు?

ఎందుకిల్లా జరిగింది?

ఆ తన అంచనా సరియైనది కాక పోవటమా? లేకపోతే ఆ చిన్నదాని మూర్ఖత్వమే తను భక్తిగా అర్థం చేసుకున్నాడా!

తన అజ్ఞానం వల్ల ఒక అమాయకురాలు బలియై పోయిందా? సంఘం దృష్టిలో మానవుల దృష్టిలో కాక పోవచ్చు! దైవదృష్టిలో తను హంతకుడేమో!!—నాలుగు రోజులుగా ఆ కళ్యాణి భక్తి శ్రద్ధలు తనకు ముచ్చట కలిగించాయి. ఎంత ప్రయత్నం చేసినా లీలగా ఆ విగ్రహమే మనస్సులో మసలేది.

తులసి మాలలు తీసుకువచ్చి అమ్మవారి సన్నిధిలో వుంచుతూ, తనవంక చూసి ఆ మదక్షిణ మందహాసం చేస్తే, కుమార

స్వామిని పలకరించే ఈశ్వరి స్మరణకు వచ్చింది. అంతులేని ఫలాలు తనకు కానుకగా అర్పించి తినమని తనను బుజ్జగించి నప్పుడు, గణపతిని లాలించిన పర్వతరాజ నందిని తన ఆలోచనలలో ఒకటికి పది సార్లు మసలేది.

దశ రాత్రులలో అష్టమినాటి రేయి దుర్గాభవానీ పూజచేస్తూవుంటే ఎవరిదో ఆకారం అమ్మవారిని కప్పివేస్తోంది. ఎవరిదో నిర్మల దరహాసం తపస్సుకు భంగం కలిగిస్తోంది.

తపోభంగమైనందుకు తనకు కోపం రాలేదు. సాక్షాత్కారమైన వ్యక్తిని పోల్చుకోలేక 'ఎవరమ్మా మీరు ?' అని ప్రశ్నించాడు.

గౌరిశంకర శిఖరంనుంచి ప్రవహించిన నీటి గలగలు. చందమామకన్న చక్కనైన ఓంకార స్వరూపుని ప్రసన్న ముద్ర కనుల ఎదుట కనబడగానే, ముకుళిత హస్తాలతో, నత మస్తకంతో, హృదినిండిన ఆనందంతో, దిశలు నిండిన స్వరంతో— భవాని స్తోత్రం ఆలాపన చేస్తూవుంటే — ప్రకృతి అంతా నిశ్శబ్దం-ప్రపంచ మంతా నిశ్శబ్దం-భువన భాండమంతా నిశ్శబ్దం — ఈ ఆలాపనకు ఆలంబనగా లీలగా, లయగా నటరాజ నృత్యం.

ఒక్కసారి ఎటు చూసినా నిశ్శబ్దం ! మనస్సుని చెదరకొట్టే నిశ్శబ్దం. నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ యుగ యుగాలుగ దాగిన ఎవరివో కన్నీళ్ళు. తపోభంగమైంది. ఆలోచనకు అంతరాయం వచ్చింది. ఆలాపన ఆగిపోయింది. నటరాజా నృత్యంలో అపశృతి పలికింది.

ఎందుకని !

కన్ను తెరచి చూస్తే మనస్సు తెరచి చూస్తే, ఎదుట నిలచింది. వెక్కి వెక్కి ఏడుస్తున్నది ఎవరు ?

అమ్మ అనిపించే అమ్మ. హృదయం గుర్తించినా మనస్సు గుర్తించలేక

'ఎందుకమ్మా ఏలపిస్తున్నావు ?' అని ప్రశ్నించారు.

నకు తమరు నమస్కారం చేస్తున్నారు. ఇంతకన్నా అపచార మేముంది ?

మళ్ళీ ప్రశ్న వచ్చింది 'ఎవరమ్మా నువ్వు ?'

'నేను గౌరిని' అని అన్నది.

'ఈశ్వరుని ఇల్లాలువేగా ?'

'కాదు, మానవిని. తమ భక్తురాలిని.'

'భగవంతుడికేనమ్మా మనమంతా భక్తులం. నువ్వు నాకు తల్లివి జగన్మాతవు'

నమస్కారం చేస్తూనే కిలకిలా నవ్వింది చిన్నది. దగ్గరున్న పెద్దలు 'అపచారం' అని అన్నారు.

ఆ క్షణంలో తనను ఏదైనా శక్తి అలా ప్రేరేపించిందేమో ? తమ నిత్యం కుంకుమ పూజలో వినియోగించే బంగారు విగ్రహాన్ని ఆ చిన్నదాని చేతిలో పెడుతూ

'ఈనాటినుంచి ఇదే నీ సర్వస్వం తల్లీ' అని అన్నారు.

ఆనందంతో హృదయం మైమరచిపోగా గాలిలో తేలిపోతూ భక్తురాలు కనుచాటై పోయింది.

ఆ సీమనుంచి తాము యింకొక సీమకు తరలిపోగానే తమ మనస్సుకే దూరమైయింది. స్మృతిలో అస్పష్టమైయింది.

విగ్రహం లేనంత మాత్రాన అమ్మవారి పూజకేం అంతరాయం కలగలేదు, భక్తుల మనస్సులోని మాట ఆవిడకు ఎప్పుడూ ఎరికేగదా ! తను చేరిన చోటుకు తనకంటే ముందుగానే చేరుకుంది. భక్తిసంపన్నులైన భక్తులు తమకు అర్పించిన మొదటి కానుక.

అంబికాదేవి విగ్రహం. విగ్రహం అదే ! రూపం అదే ! కాని ఏదో రవ్వంత భేదం...

మూర్తి ప్రసన్న వదనంలో విషాదచ్ఛాయ అప్రసన్నం.

ఆరోజు ఎంత ప్రయత్నించినా పూజ వేళలో మనస్సు నిశ్చలంగా నిలవడం లేదు. ఎన్నో ప్రశ్నలు. ఎన్నో సమాధానాలు. ఎవరివో అస్పష్ట కర్కశ స్వరాలు, ఎవరివో వినబడని కన్నీళ్ళు. ఏవో ఆవేశాలు ఏవో పీడకలలు. కల చెదిరింది. గుండె ఝల్లు మన్నది.

అమ్మవారి దగ్గర దీపం కొండ ఎక్కింది — అప్రయత్నంగా హృదయం పలికింది అమ్మా గౌరి!

ఇన్ని సంవత్సరాలుగా తను ఏ ప్రదేశంలో రెండవసారి పర్యటన చెయ్యలేదు. ఏ గృహస్థు దగ్గరా రెండవసారి భిక్ష స్వీకరించలేదు.

కారణం?


జడభరతుడి కథ అనుక్షణం గుర్తుకు రావటం ఈసారి వ్రతభంగం అయింది నియమ విరుద్ధంగా నిర్ణయం జరిగింది.

'శంకరా!' అని శిష్యుడిని పిలిచారు అమ్మను చూపి 'ఎంతకాలం అయింది?' అని ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు సమాధానం ఆది శంకరుడే సమాధానం చెప్పాడు.

పదహారు నెలలు.

భిక్షార్థులమై తిరిగి వెం చేస్తున్నామని



వార్త పంపించాడు.

వాయువేగంగా వార్త వెళ్ళింది. మనో వేగంగా, పరివార సమేతంగా ఆ సీమ పొలిమేర చేరేసరికి తమకు సుస్వాగతం యివ్వడానికి ఆబాలగోపాలం తరలి రాలేదు. పూర్ణకుంభాలతో ఎదురు రాలేదు. స్వస్తి వచనాలతో సుస్వాగతం పలుక లేదు.

వారి మౌనం వారి వదనాలలో గాంభీర్యం చెప్పే సందేశం తనకు తెలుసు. తమ రాక యీ సీమవారికి సంతోషాన్ని యివ్వదు.

ఈ పల్లెలో తమకు భిక్ష లభించదు.

ఎందుకని! ఎందుకని!

అశనిపాతం లాగా సమాధానం వచ్చింది —గౌరి మరణించింది!! సుఖ దుఃఖాలకు అతీతమైన ఆ హృదయం పామరునిలాగా శోకించింది.

ఎప్పుడు? ఎప్పుడు జరిగిందీ ఘోరం.

ముప్పది ప్రొద్దులకు ముందు.

ఎల్లా జరిగింది యీ ఘోరం??

సమాధానం చెప్పటానికి జనం శంకించారు. వారి మౌనం వెయ్యి గొంతుకలలో తన నేరాన్ని ముల్లోకాలా చాటిచెబుతోంది.

'ఈనాటినుంచి నీ సర్వస్వం ఇదే!!'

యీ మాట మనస్సులో మెరుపులా మెరిసింది. తను ఇచ్చిన అపురూపమైన వరం అంతులేని శాపంగా మారింది.

దుఃఖం వెనువెంట అంతులేని పశ్చాత్తాపం కలిగింది — ఇన్ని జన్మల దీక్ష, తపస్సు వ్యర్థమైపోయింది— తను ఇతరుల కన్న అధికుడనని, మానవులకు వరప్రధానం చెయ్యగల దైవతుల్యుడననే అహంభావం, అజ్ఞానం ఆవరించుకున్న తను యీనాడు జ్ఞానభ్రష్టుడే కాదు, స్థానభ్రష్టుడు కూడా!!

పర్వత శిఖరంనుంచి దొర్లిన రాయి నేలను దాటుకుంటూ అగాధంలో పడిపోయింది. ఆ శిలను తిరిగి శిఖరంమీదకు చేర్చగల శక్తి తనకు వుందా?

లేదని తెలుసుకోగల జ్ఞానం మాత్రం మిగిలింది.

భార్యకు భర్తకన్న వేరే యింకొక సర్వస్వం, యింకొక ఆరాధ్య దైవం కల్పించిన తను ఎంత అవివేకి?

దైవం, భర్త వేరని భావించి, భర్తని విడనాడి యీ దైవాన్ని కొలిచి, తనకూ

# భ్రష్టస్య కా వా గతిః

తనవారలకూ దూరమై, పనవారికి తృప్తి శాంతిని సుఖాన్ని కోల్పోయి — మందులేని యీ వ్యాధికి మరణమే శరణమని నమ్మిన అమాయకురాలి మరణానికి కారణం — కారకులు ఎవరు?

ఈ సర్వసంగ పరిత్యాగి!!

తనువును త్యజించినా యీ బ్రహ్మహత్యా పాతకం దూరమవుతుందా? తెలియక చేసిన యీ నేరానికి విముక్తి కల్గుతుందా?

'ఈనాటి పూజ?' అని ఎవరో ప్రశ్నగా మనవి చేశారు.

ఆలోచనలకు అంతరాయం కలిగింది.

'సమీప గ్రామం' అని నిర్ణయించారు.

పరివారం ప్రయాణానికి సన్నద్ధమైయింది.

'మరి భిక్ష?' అంటూ ఇంకొక మనవి వచ్చింది.

మనస్సు క్షణం సంకోచించింది.

నిత్యం భిక్షార్థులమే. యాచనకు, ఎన్నడూ లేని సంకోచం యీనాడు ఎందుకు కలుగుతోంది? దైవనిర్ణయం ఎట్లావుంటే అల్లా జరుగుతుంది.'

కనుసన్నలలో మెలిగే పరివారం మనస్సు గ్రహించి ముందుకు సాగిపోయింది.

కన్నీరు నిషిపించింది. దిగ్మండలాలు దాటిన ఆలోచనలు బెదిరిన యీ మౌనంతో యీ భయంకర సత్యాన్ని తనకు మళ్ళీ గుర్తు చేశాయి.

తల ఎత్తిన అహంభావం అన్నది.

'జాతిస్య మరణ ధృవం!!'

వ్యథ నిండిన హృదయం ప్రార్థించింది.

'త్వమేవ శరణం! త్వమేవ శరణం.'

ఆ శోక మూర్తి వంక చూసి అభయముద్ర వహించారు. 'ఆ దేవతకు ఉత్తమ గతి తప్పక కలుగుతుంది' అని అన్నారు.

'ఎట్లా స్వామి! స్వజనమంతా వుండి కూడా నా తల్లి దిక్కులేనిదైంది'

ఆమెను చేపట్టిన వాడు.

తమ ఎదుటకు రావడానికి నిరాకరిస్తున్నాడు.

ఎందుకని?

తనుబోటి వారి యెడల అంతులేని ద్వేషంతో.

కారణం?

తమరే గ్రహించాలి

శ్రీ చరణులు అనంతంలోకి చూస్తున్నారు. పరిపరివిధాల ప్రయత్నం చేసినా మనస్సు గ్రహించలేక పోయింది.

హరి హరులు తమకు అభేద్యులు కావచ్చును. ముముక్షువులకు సులభ సాధ్యులు కావచ్చును. కాని కామ, క్రోధ బాధ మద మాత్సర్యాలలో పతమతమయ్యే సామాన్య మానవులకు ఇంతటి విశాల దృక్పథం ఎల్లా సాధ్యం?

అందుకనేనా యీ అన్యాయం జరిగింది! అబ్బాభాటూన్ వంక తిరిగి 'ఆ తల్లికి ఉత్తమగతి కలిపించమని మనం ప్రార్థించుదాం' అని అన్నారు.

దైవమిచ్చినంత సులభంగా మానవులు వరమియ్యరేమో!

యత్ కురుతేయది న సిద్ధ్యతి...

దోషాదోష విచారణ కాదు — ప్రస్తుత కర్తవ్యం. సమస్యా పరిష్కారం.

పాదం ముందుకు సాగింది. పరివారం వెంట పడింది. ఆబాలగోపాలం అనుసరించారు. వారి అంతర్యం గ్రహించి కాబోలు అంతా నిశ్శబ్దం.

మేనా వచ్చింది. వెనువెంట గజవాహనం కూడా వచ్చింది— కాని వారి మౌనం చెప్పిన మాట పాదచారులుగానే వెడదాం!

ప్రజావాహిని వెల్లువలాగా సాగింది. పొలిమేర దాటి పరసీమ చేరి, శ్రీమంతుల మూడంతస్తుల సౌధంముందు ఆగింది.

వారి రాకకు స్వాగతవచనం— తల్లి లేక తండ్రిచే నిర్లక్ష్యం చేయబడ్డ పసివాడి ఆక్రందనం.

ఒక్కొక్క అంతస్థే దిగి క్రిందకు వచ్చి నిలబడ్డాడు గౌరినాథుడు. అతని చూపులో వెయ్యిమంది తక్షకులున్నారు. సమస్త లోకాలు భస్మంచెయ్యగల ద్వేషం వుంది.

మళ్ళీ ఎందుకువచ్చారు యీ సీమకు?

ఇతరులకోసం యాచించడానికి.

సమస్తం పోగొట్టుకుని సర్వవిధాల నాశనమైన నాదగ్గరేముంది ఇవ్వడానికి?

ప్రేమించగల హృదయం వుంది. క్షమించగల స్తోమత వుంది.

వాటిని పగవారికోసం వెచ్చబెట్టే మూర్ఖుడిని మాత్రం కాదు.

కాదని తెలుసు అందుకనే.

మీరు అడగబోయేది చెప్పబోయేది నాకు

తెలుసు.

మీరు వేయబోయే ప్రశ్నలు నాకు తెలుసు.

సమాధానం కాదు నేను అర్థించేది. ఆత్మీయుల ఆత్మకు ఉత్తమగతి కలిపించటం మన ముఖ్య కర్తవ్యం ... అని మనవి చేయడమే.

ఎవరు ఆత్మీయులు? ధర్మ అర్థ కామ మోక్షముల నన్ను తప్ప చరించనని. అగ్ని సాక్షిగా బాసచేసిన భర్తను కాదని — కడుపున పుట్టిన బిడ్డను కాదని — భర్త మతం వేరని తన మతం వేరని—

సంసార బాధ్యతలను అనుబంధాలను అర్థం చేసుకోలేని ఒక సన్యాసి యిచ్చిన బంగారు విగ్రహమే సర్వస్వమని ప్రచారం చేసి,

మా వంశ మర్యాదను కూలద్రోసి, మా అందరి బ్రతుకూ నగుబాట్లు చేసిన ఆ మనిషి, మమకారాలని, మనస్సుని త్రెంచి వేసుకుని యుగయుగాల బ్రతుకుని ఒక ఝాములోనె తెల్లవార్చుకున్న మనిషిని ...

...తప్పులన్నీ క్షమించి నీ ఇల్లాలికి ఉత్తమ గతి కలిగించమని ప్రార్థన. ప్రార్థనలకు కరగడానికి నేను దైవాన్ని కాదు. నేను క్షమించను.

ఆవిడని క్షమించవద్దు. గ్రాహ్యం తెలిసిన తరువాత నీ బిడ్డకు నిజం తెలుస్తే, తల్లికి ఉత్తమ గతి కల్పించని తండ్రిని ఆ పసివాడి ఎదుట ఎవరైనా నిన్ను నిలదీ సోనుకుంటే?

నన్ను నిందించే వారి సంఖ్య యింకొక అంకె పెరుగుతుంది...

అంజలి ఘటియించి ప్రార్థిస్తున్నాను.

నమ్మల్ని దిక్కులేకుండా చేసి — తన స్వార్థం కోసం ఆయువు తీరకుండానే అవతారం చాలించిన ఆ వ్యక్తి ఆత్మ పశ్చాత్తాపంతో తపించి తపించి ఆయువు తీరి మూఢనమ్మకాలలో నుంచి మనస్సు విముక్తి పొంది తనకు తానుగా వైతరణి దాటవలసిందే. ఈ ప్రయత్నంలో నేను చేయూతనివ్వను. ఆ ఆత్మకు శాంతిని ప్రసాదించమని నేను ప్రార్థించను.

అదేనా నీ నిర్ణయం?

అదే నా నిర్ణయం.

సముద్ర మథనంలో హాలాహలమే లభించింది. అమృతం లభించలేదు, పశ్చాత్తాపం వెంటరాగా పరివారంతో తిరిగి వచ్చారు.

రాత్రి అంతా ఒంటరిగా మౌనంగా అమ్మవారి సన్నిధిలో గడిపారు. ఉదయ భాస్కరుడు వస్తున్నాడని కాబోలు తారలన్నీ పారిపోయాయి. చందమామ కమచాటై యింది. పక్షిగణం కలకలమని బెదిరింది.

చిన్న కృష్ణయ్య నిదురలేచే వేళ అయింది.

నిదుర లేచి శ్రీ చరణాలు అమ్మవారి సన్నిధి నుంచే చంద్రచూడా! అని పిలిచారు.

'స్వామీ!'

ఈ నాటి నుంచి పీఠాధిపతివి నువ్వు స్వామీ!!

'కాదనకు అది అంబ ఆజ్ఞ'

అమ్మవారి విగ్రహానికి సాష్టాంగ ప్రణామం చేసి చంద్ర చూడుడు శ్రీవారికి నమస్కరించాడు.

'తమ ఆజ్ఞ' అని అన్నాడు.

ఈ మాటలు వారిద్దరి మధ్యనే జరిగినా యీ శుభవార్త అశేష జనానికి ఎలా తెలిసిందో ఏమో!! సాయంకాలం అయ్యే సరికి నేల యీనినట్టు జనం. నూతన పీఠాధిపతిని చూడగానే జయజయనాదాలతో దిక్కులు పిక్కటిల్లినాయి.

ఎటు చూసినా ఎటు విన్నా వేదనాదం.

అందరి మనస్సులలో మెదలిన ఆశ్చర్యత ప్రశ్నపరంపర ఇంత అకస్మాత్తుగా శ్రీ చరణాలు పదవీ విరమణ ఎందుకు చేశారు?

మరునాడు అంతకన్న ఆశ్చర్యకరమైన విషయం

శ్రీ చరణాలు తిరిగి ఉపనయనం చేసుకుంటున్నారు. క్రొత్త స్వాములవారు బ్రహ్మోపదేశం చేస్తారుట.

ఈ విడ్డూరంతో ఏం లోకప్రళయం వస్తుందోనని జనం భీతి చెందారు. మనస్సు నిలవక ఒకరిద్దరు అబ్బాభాటూన్‌ని అడిగి చూశారు.

అక్కడా సమాధానం శూన్యం.

ఉపనయనం, వేదపండితుల ఆశీర్వచనంతో, యథావిధిగా జరిగింది.

ఆ వటువు ముందుకు బయలుదేరాడు. వెంట రమ్మని అబ్బాభాటూన్‌కు ఆజ్ఞ అయింది.

చంద్ర చూడుడు నెమ్మదిగా ప్రార్థిస్తూ 'మేముకూడా తమవెంట' అంటూ మనవి చేసుకోపోయాడు.

శ్రీ చరణాలు వారిస్తూ 'మన కలయిక అక్కడే' అని అన్నాడు.

ఎక్కడ?

శివసన్నిధిలో,

అంతవరకూ?

జగన్మాతకు ఆత్మసమర్పణ.



విశ్వకర్మ్యం కమచాట్టయింది: శిలా ప్రతిమలులాగా ప్రజానీకం నిలచిపోయిండి.

అబ్బాభాటూన్ ఒకేవొక ప్రశ్నవేశాడు.

ఈ మ్లేచ్ఛుడు మీ దగ్గర వుండ వచ్చునా ?

కులమతాలు, వర్ణాశ్రమాలు శరీరానికి కాని ఆత్మకు కావు, మనం ఇద్దరం యిప్పుడు ఒకటే.

పది దినాలు ఇద్దరూ కలిసే వున్నారు.

యధావిధిగా శాస్త్రరీత్యా అపరకర్మలు విలక్షణంగా జరిగాయి. సక్రమంగా దానా లన్నీ యిచ్చారు.

చంద్రుడంతటి వాడిలోనే మచ్చవుండగా మానవు లెంత ?

అహంభావం అరికట్టుకోలేక మొదటి రోజునే అడిగాడు— ధర్మ, అర్థ, కామ, మోక్షములలో గౌరిని తప్పి భరించనని, ఏడడుగులు కలిసి నడిచి అగ్నిసాక్షిగా దైవ సాక్షిగా పాణిగ్రహణంచేసిన చిన్నవాడు — అక్కసుగ అడిగిన ప్రశ్న, 'మాకు జరిగిన అవమానం చాలదనా మీరు ఈ పని చేస్తున్నారు ?

# భ్రష్టస్యకావాగతిః

తల్లికి ఉత్తమగతి కలిపించటం తన యుడి ధర్మం.

గౌరి ?

ఆ పరమసాధ్వి నాకు జన్మజన్మలతల్లి. ఎన్నిజన్మలెత్తినా యెన్ని అవతారాలెత్తినా ఆవిడకు నేను కన్నబిడ్డనే—

మరి నేను?

మనస్సులు కలయకపోయినా మిత్రులం.

అది మీమాట.

కాలం గడిస్తే అది మనమాటే — అవుతుంది.

అంతేనా?

అంతే!!

పదమూడవనాడు బ్రాహ్మణ ఆశీర్వచనం జరిగింది. ఏ తనయుడు తన తల్లిని ఇంత శ్రద్ధగా కొలవలేదని ఒకటికి పదిసార్లు కొనియాడారు.

సాయంకాలం అయింది. అంతా తరలి పోయారు. అంతులేని మౌనంతో మిత్రు లిద్దరూ మిగిలిపోయారు.

మానవుల సుఖదుఃఖాలకు అతీతమైన చందమామ ప్రపంచాన్ని తన సమ్మోహ నాస్త్రంతో బంధించివేసింది.

ఆ చల్లని వెలుగునుచూసి 'అమ్మా'అని శ్రీ చరణులు పిలిచారు.

'నాయనా !' అని గౌరి కంఠం పలికింది.

'ఎక్కడున్నవమ్మా' అని ప్రశ్నించారు.

"స్మృతులు దూరమౌతున్నాయి. బాధలు దూరమౌతున్నాయి."

సంతృప్తేనా ?

చివరకు మిగిలింది ఒకటే కోరిక.

ఏమిటమ్మా అది?

ఏ తనయుడు చేయని త్యాగం నువ్వు చేశావు నాయనా. భగవంతుడిని నేను కోరేది ఒకటే, మళ్ళీ మానవజన్మకలిగి నీ యింట పుట్టాలని

ఎక్కడున్నావమ్మా ఇప్పుడు.

వైతరణి నడుమ.

'అమ్మా! అమ్మా!!' అంటూ శ్రీ చరణులు ఆక్రోశించారు.

'స్వామి! స్వామి!' అంటూ అబ్బాభాటూన్ పిలిచాడు.

మరునాడు నదీతీరంలో శ్రీ చరణులు కనిపించలేదు. అబ్బాభాటూన్ కనిపించలేదు.

అంతా నిశ్శబ్దం.

అనుష్ఠానంలో కూర్చున్న చంద్రచూడ స్వామివారికి ధ్యానభంగమైంది. మంత్రోచ్చారణ సాగలేదు. మనస్సు చంచలమైపోయింది. అమ్మవారి వంకనే చూస్తూ కూర్చున్నాడు.

ఆ సందేశం అతని చెవులకు వినిపించలేదు. కాని మనస్సుకు హత్తుకుని పోయింది.

'నాయనా చంద్రచూడా ! జ్ఞానేశ్వర్ తల్లిదండ్రులకు వచ్చిన సమస్యే నాకు వచ్చింది నాయనా!!

అన్ని సమస్యలు పరిష్కరించగల సర్వేశ్వరుడిని వెదుక్కుంటూ ఎక్కడికో ఎక్కడికో ఎక్కడికో వెళ్ళిపోతున్నాను.

ఈ అహంభావానికి, విద్రోహత్వం, విస్మృగతూ ప్రసాదించమని అంబను ప్రార్థించు. తనయుడిమాట కాదనదు ఆ తల్లి!! ●

